క్లుప్తంగా

బీఎల్‌ఓల వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎల్‌ఓలు

కేశంపేట: తమకు రావాల్సిన రెమ్యునరేషన్‌ను విడుదల చేయాలని కోరుతూ బీఎల్‌ఓలు తహ శీల్దార్ అజీంఅలీకి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎన్నికల సమయంలో వారు నిర్వహిం చిన విధులకు సంబంధించిన డబ్బులను ఇవ్వాలని బీఎల్‌ఓలు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో శశికళ, జయమ్మ, ప్రేమ లత, ఈశ్వరీబాయి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు తప్పనిసరి

తహశీల్దార్ అయ్యప్ప



మాట్లాడుతున్న తహశీల్దారు అయ్యప్ప

నందిగామ: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ అయ్యప్ప సూచించారు. నంది గామలోని తహశీల్దారు కార్యాలయంలో బుధ వారం బీఎల్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 18 ఏళ్లు నిండిన వారికి ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి అర్హులు తప్పకుండా ఓటు నమోదు చేసుకో వాలని, దీంతో పాటు సవరణలు కూడా చేసుకునే అవకాశం ఉందని దీన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఓటరు నమోదు సందర్భంగా బీఎల్‌ఓలు కీలకంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రీనివాస్ గౌడ్, రోజా, బీఎల్‌ఓలు లింగం, శోభ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వలంటీర్‌కు వేతనం అందజేత



విద్యా వలంటీర్‌కు వేతనం అందజేస్తున్న వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్

కొందుర్గు: విద్యా వలంటీర్‌కు జూన్ నుంచి నవంబర్ వేతనాన్ని వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అందజేశారు. కొందుర్గు మండల కేంద్రంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత ఉందని పాఠశాల హెచ్‌ఎం ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన అతను ప్రయివేట్ విద్యా వలంటీర్‌ను నియమించుకో వాలని హెచ్‌ఎం ప్రేమ్‌సాగర్‌కు సూచించారు. విద్యావలంటీర్‌కు ప్రతినెల ఇవ్వవలసిన వేత నాన్ని తను చెల్లిస్తానని హెచ్‌ఎంకు హామీ ఇవ్వ డంతో విద్యావలంటీర్‌ను నియమించుకు న్నారు. ఈ సందర్భంగా విద్యావలంటీర్ పని చేసిన కాలానికి రాజేష్‌పటేల్ బుధవారం రూ. 25 వేలు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రాజేష్‌పటేల్‌ను అభినందించారు.

సేవలు కరువు!

- పనిచేయని పీఎం కిసాన్ కేంద్రాలు
- చేతులెత్తేసిన ఎరువుల కంపెనీలు
- పట్టించుకోని అధికారులు



షాబాద్‌లోని ఎరువుల దుకాణం

షాబాద్: కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ఏర్పాటు చేసిన పీఎం కిసాన్ కేంద్రాల్లో రైతులకు తగిన సేవలు అందడం లేదు. రైతులకు అన్నిరకాల సేవలు ఒకేచోట అందించేలా ఎరువుల దుకా ణాలన్నింటిని పీఎం కిసాన్ కేంద్రాలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఎరువులు, పురుగు మందులు, భూసార పరీక్షలు, సాగులోని మెళకువలు, ఇతర సేవ లను రైతులకు అందించాలి. జులై 27న రాజస్థా న్‌లో ఈ కేంద్రాన్ని ప్రధాన మోదీ లాంఛనంగా ప్రారంభించారు. దీంతో జిల్లాలోని 400పైచిలుకు వివిధ ఎరువుల కంపెనీలు, ఎరు వుల దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేసి కేం ద్రాలను ప్రారంభించారు. ఇంటర్‌నెట్ సదుపా యం, ఎల్‌ఈడీ టీవీలు, రైతులు కూర్చునేం దుకు కుర్చీలు సమకూర్చారు.

ఇదీ పరిస్థితి...

కేంద్రం అందించే డీఏపీ, యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులను రాయితీతో విక్రయిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శాస్త్రవేత్తలతో నేరుగా లేదా ఆన్‌లైన్ ద్వారా పంటల సాగులో రైతులకు ఎదురయ్యే సందేహాలు నివృత్తి చేస్తూ సూచనలు అందించాలి. భూసార పరీక్షలను నిర్వహించి ఫలితాలు తెలియజేయాలి. ఏ ఎరువు ఎంత మోతాదులో వాడాలో చెప్పాలి. కానీ ఇవేవీ అమలు కావడం లేదు. కొన్నిచోట్ల బోర్డులు పెట్టి ఫొటోలు తీసుకుపోయారే తప్పా సౌకర్యాలు కరవు అయ్యాయి. ఇదిలా ఉండగా జిల్లాలోని పలు చోట్ల ఎరువులు విక్రయించడం నిలిపివేసిన దుకాణాల వద్ద కూడా బోర్డు పెట్టా రంటే చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో 400లకు పైగా ఎరువుల దుకాణాలు ఉండగా విడతల వారీగా అన్నింటిని పీఎం కిసాన్ కేంద్రాలుగా మారుస్తామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎరువుల కంపెనీల అధికారులు తెలిపారు. కానీ ఇప్పటికీ ఎక్కడా కూడా కేంద్రాల ఏర్పాటునకు చర్యలు చేపట్టలేదు.

పర్యవేక్షణ కరువు..

కేంద్రం తలపెట్టిన బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా, మండల వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలి. కానీ వారు అలా చేయకుండా దూరం గా ఉన్నారు. కొన్ని కంపెనీల ప్రతినిధులను వివ రణ కోరగా, అన్ని ఎరువుల దుకాణాల్లో రైతుల అవసరాలు తీర్చేందుకు ఏర్పాట్లు జరు గుతున్నాయని చెబుతున్నారు. జిల్లాలోని ప్రతి ఎరువుల కేంద్రంలో నిర్ధేశించిన నిబంధనలను పాటిస్తామని వారు పేర్కొన్నారు. వాటిని సరిది ద్దేందుకు ఇంకా కొంత సమయం పడుతుందని అధికారులు తెలిపారు.

హామీలను అమలు చేస్తాం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న వేములనర్వ గ్రామస్తులు

కేశంపేట: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మం డల పరిధిలోని వేములనర్వ గ్రామంలో బుధ వారం యాచవరం శ్రీకాంత్‌రెడ్డి జ్ఞాపకార్థం యాచ వరం మోహన్‌రెడ్డి నిర్మించిన బస్‌స్టాండ్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనం తరం గ్రామంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథ కాలను గత ప్రభుత్వం మాదిరిగా కార్యకర్తలకే అం దిచలేమని, అర్హులైన ప్రతీ ఒక్కరిని గ్రామసభల ద్వారా గుర్తించి అందిస్తామన్నారు. ప్రజల దీవేన లతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటైన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనం తరం గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ మంజుల మల్లేశ్, స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, పల్లె ఆనంద్‌కుమార్, జగదీశ్వర్, సురేశ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, యాదయ్య యాదవ్, మనో హర్‌గౌడ్, రూప్లానాయక్, ఇబ్రహీం, అఖిల్ తదిత రులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాకే ఎన్నికలు

- మంత్రికి సర్పంచుల సంఘం సభ్యుల వినతి



మంత్రి సీతక్కతో సర్పంచుల సంఘం సభ్యులు

కొత్తూరు: రాష్ట్రంలో ఇప్పటి వరకు పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూమన్నయాదవ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అంబటి ప్రభాకర్‌ముదిరా జ్‌లు కోరారు. బుధవారం వారు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం లో పలు సవరణలు చేయాలని వారు ప్రస్తుత ప్రభు త్వాన్ని కోరారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 32శాతంగా ఉన్న బీసీ రిజర్వే షన్లను 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినట్లు వారు పేర్కొన్నారు.

ఇగ్నైట్ ఫెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో శారదావెంకటేశ్, రమాదేవి

మొయినాబాద్‌రూరల్: ఇగ్నైట్ ఫెస్ట్ క్రీడా పోటీల్లో చేవెళ్ల విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని సాం ఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం టోల్‌కట్ట సమీపంలోని శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇగ్నైట్ ఫెస్ట్–2023 హెచ్‌ఆర్ హార్‌వెస్ట్ రీజియన్ అల్గారి థమ్ పేరుతో నిర్వహించిన క్రీడల్లో చేవెళ్ల విద్యా ర్థులు పాల్గొని బహుమతులు సాధించారు. ఈ సం దర్భంగా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రణిత ద్వితీయ బహుమతి, నందిని తెలుగులో ద్వితీయ స్థానం, పుస్తక సమీక్షలో ఇంగ్లిష్‌లో ప్రథమ స్థానం, స్కిట్ అండ్ డ్రామా నిహారిక, స్పందన, అమూల్య, కావేరి, అర్చన, నందిని, రుచితో ఆసిని, ఇందిరాప్రియ దర్శిని గ్రూప్ ప్రథమ స్థానం, టిమాటిక్ డ్రాయిం గ్‌లో రాజేశ్వరి మూడోస్థానం, పెయింటింగ్‌లో శృతి మూడోస్థానం, బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్‌లో మైత్రి ద్వి తీయ స్థానం బహుమతులు గెల్చుకున్నారని చెప్పారు. గురుకులాల పశ్చిమ ప్రాంతీయ సమ న్వయ అధికారి శారదావెంకటేశ్, ప్రిన్సిపాల్ రమాదేవి విద్యార్థులను అభినందించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య



భూమి పూజ చేస్తున్న ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాం తత కలుగుతుందని ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ మల్లన్న గుట్టపై అన్నదాన సత్రం నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి, దేశ భక్తి, పితృభక్తి, సంఘభక్తి అలవర్చుకోవాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో దేవా లయాలు నిర్మించి పూజలు చేయడం అభినందనీ యమని కొనియాడారు. అనంతరం ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్యను గ్రామ ప్రజలు అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రం గం శ్రీనివాస్, గ్రామస్తులు యాదయ్య, మల్లారెడ్డి, మాధవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నారాయణ, అంజయ్య, అనువర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవే లక్ష్యం

– మాజీ ఎంపీపీ బాల్‌రాజ్



పనులు ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్.

చేవెళ్ల: ప్రతిఒక్కరూ సామాజిక సేవే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎంపీపీ ఎం బాల్‌రాజ్ అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని గ్రామ దేవత పోచమ్మ ఆలయం చుట్టూ గ్రామానికి చెందిన దాత కావడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీతో కలిసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది సామాజిక సేవ దృ క్పథం కలిగిన వారు ఉన్నారన్నారు. జైపాల్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, సాయి, అనంతయ్య పాల్గొన్నారు.

కేసీఆర్‌కు పరామర్శ



యశోద ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పరామర్శిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: నగరంలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పరామర్శించారు. బుధవారం ఆయన ఆసుపత్రిలో కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని ఆశీస్సులతో మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆయన తెలిపారు. త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని ఆకాంక్షించారు.

వైద్య శిబిరాలతో పేదలకు మేలు

- వెల్‌స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని వెల్‌స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య పేర్కొన్నారు. బుధ వారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ సర్పంచ్ జయమ్మ, ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి లతో కలిసి గ్రామంలో వెల్‌స్పన్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళా శాల వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 211 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. 61 మందిని ఆప రేషన్ కోసం గురువారం ప్రత్యేక బస్సులో తీసుకెళ్ల నున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందన్నారు. ఇలాంటి శిబిరాలను పేదలు ఉపయోగించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



చౌలపల్లిప్రతాప్‌రెడ్డి, మామిడిశ్యాంసుందర్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాల యంలో మాజీఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడిశ్యాంసుందర్‌రెడ్డిని బుధవారం గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు గౌడ సంఘం నాయకులు ఎంతో కృషి చేశారన్నారు. గౌడ సంఘా నికి కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- కార్మికనేత పినపాక ప్రభాకర్



మాట్లాడుతున్న పినపాక ప్రభాకర్

షాద్‌నగర్‌రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కార్మికనేత పినపాకప్ర భాకర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటుగా వారికి అన్ని సౌక ర్యాలు కల్పించాలన్నారు. కమలాచంద్ర కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, శివాజీనాయక్, మధుకర్‌గౌడ్, నయీమొద్దీన్, విక్రమ్‌రెడ్డి, జమీల్, సువర్ణ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ యూనివర్సిటీకి ఎడ్యూకేషన్ అవార్డు

మొయినాబాద్‌రూరల్: న్యూ కోడ్ ఆఫ్ ఎడ్యూకేషన్ అవార్డు కేఎల్ యూని వర్సిటీకి రావడం అభినందనీ యమని నేషనల్ ఎడ్యూకేషనల్ టెకాలజీ ఫోరం చైర్మన్ డాక్టర్ అనిల్ సహస్త్రబుద్ధి పేర్కొన్నారు. బుధ వారం అజీజ్‌నగర్ సమీపంలోని కేఎల్ యూనివర్సిటీ డీమ్డ్‌లో 2023 అవార్డ్స్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సమావేశానికి నిర్వహణ సంస్థ విబాక్స్, విద్యా, సాంకేతికత సవాళ్లను అధిగమించడానికి వినూత్న పరిష్కారాలను స్వీకరించినందుకు ఈ విశ్వవిద్యాలయాన్ని ఎంపికి చేసినట్లు వారు తెలిపారు. నేషనల్ ఎడ్యూకేషనల్ టెక్నాలజీ ఫోరం ద్వారా ఈసీ నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ అనిల్‌తో పాటు ఐఐటీ ఖాన్‌పూర్ విజిట్ ప్రొఫెసర్ భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి టెలికామ్ రెగ్యులే టరీ అథారిటీ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ డాక్టర్ ఆర్‌ఎస్‌శర్మ, వ్యవస్థాప కుడు, సీఈవో నిర్మల్‌సింగ్‌లు పాల్గొన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సారధివర్మ మాట్లా డుతూ న్యూకోడ్‌ఆఫ్ ఎడ్యూకేషన్ అవార్డు కేఎల్ యూనివర్సిటీకి రావడం సంతోషించదగ్గ విషయమ న్నారు. నైపుణ్యాలను మెరుగుపరిచే శక్తివంతమైన విద్యాభ్యాస వాతావర ణాన్ని పెంపొందించడానికి అంకిత భావంతో కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ రాజేశ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన ఎమ్మెల్యే ఎదుట సమస్యల గోడు

- సర్వసభ్య సమావేశంలో సభ్యుల మొర



సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సమస్యలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు తమ సమస్యల గోడును వినిపించారు. తాము ఐదేళ్లుగా మొరపెట్టుకున్నా సమస్యలు తీర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ సన్వల్లి యా దమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సర్వస భ్య సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయనను సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సత్కరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దీనికోసం అందరు సహకరించాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి విని పించారు. పెద్దఎల్కిచర్ల సర్పంచ్ భూపాలచారి మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలోనే కొం దుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో ప్రజలు వ్యవసాయాదారంగానే జీవనం సాగిస్తున్నారని, అదేవిధంగా పశుపోషణ ఎక్కువే ఉందన్నారు. కాని ఇక్కడ పశువైద్య సిబ్బంది సరిపడ లేకపోవడం వల్ల పశువైద్య ఉపకేంద్రాలు మూతపడ్డాయని సభదృ ష్టికి తెచ్చారు. మండలంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని దీంతో విద్యా వ్యవస్థ కుంటుపడు తుందని గాలిగూడ సర్పంచ్ యాదయ్య పేర్కొన్నారు. తుమ్మలపల్లి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని సర్పంచ్ ప్రేమ్ కోరారు. చేగిరెడ్డిఘనా పూర్‌లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం కూలి ్చవేసి నూతన భవనం నిర్మించాలని సర్పంచ్ శివ కోరారు. దామరగిద్ద తండాలో పాఠశాల మూతప డిందని, దీంతో విద్యార్థులు విద్యకు దూరమవుతు న్నారని, తిరిగి పాఠశాలను తెరిపించాలని ఇన్‌చార్జి సర్పంచ్ కావేరి డిమాండ్ చేశారు. ఎదిర, గాలిగూడ గ్రామాల్లో తీవ్రమైన విద్యుత్ సమస్య ఉందని, వెం టనే సరిచేయాలని సర్పంచ్‌లు బాల్‌రాజ్, యాద య్యలు కోరారు. గుంజల్‌పహాడ్, గాలిగూడ, కాస్లాబాద్ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని ఆయా గ్రామాల సర్పంచ్‌లు జ్యోతి, యాదయ్య, గోపాల్ సభలో తెలిపారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగ ణాలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని, దీంతో అప్పులపాలయ్యామని సర్పంచ్‌లు బాల్‌రాజ్, బాబురావు, గోపాల్, హరినాయక్, జ్యోతి, భూపాలచారి వాపోయారు. అధికారులు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడంలో సహకరించాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బంగారు స్వరూప, వైస్ ఎంపీపీ ఆగ్రాబేగమ్, పీఏ సీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ మహేష్‌బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవాలు..

కాంగ్రెస్ అధికారం చేపట్టడంతోపాటు, షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ విజయం సాధించిన సందర్భంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలం తూంప ల్లి పర్దేసి బాబా దర్గా వద్ద మండల కమిటీ అధ్య క్షుడు కావలి రాజు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రేగడిచిల్క మర్రి, ముట్పూర్, ఉత్తరాసిపల్లి, టీకులపల్లి తది తర గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్య క్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.